# PEOPLE WELFARE SOCIETY

Regd. No.277/93 (Regd. Under 1860 Act.)

Training and Placement Agency

# 40-15-9/2, Abhilash Apartments, Near Greenland, Brindavan Colony,
Labbipet, VIJAYAWADA - 520 010, KRISHNA DISTRICT.
Cell : 9951550045, E-mail : pws2002@yahoo.com


## PEOPLE WELFARE SOCIEITY ACHIEVEMENTS

## సంస్థ సామాజిక సేవా కార్యకలాపములు

## పర్యావరణ పరిరక్షణ

**ప్లాస్టిక్ రహిత సమాజము - ప్లాస్టిక్ కవర్లు, క్యారీ బ్యాగులు వాడుట నివారణ**

పర్యావరణ పరిరక్షణ కొరకు భూమి, నీటి వనరులు, వాతావరణం కలుషితం కాకుండా కాపాడుట కొరకు సమాజానికి తనవంతు కృషిగా పీపుల్ వెల్‌ఫేర్ సొసైటీ ముఖ్య కార్యాచరణగా అమలు చేయుచున్నది.



ముఖ్యముగా మన నిత్య అవసరములలో ప్లాస్టిక్ కవర్లు, క్యారీ బ్యాగులు వినియోగము ఎక్కువగా వున్నది. ప్లాస్లిక్ కవర్ల వ్యర్థం మట్టిలో **100** సం॥లు గడిచినా ఇంకదు. హానికరమైన వ్యర్థంగానే వుండును. ప్లాస్టిక్ కవర్లు తగలపెట్టిన ఎడల ఆ పొగ పీల్చిన ఎడల అనారోగ్యం పాలగుదురు. ఆవులు, గేదెలు, మేకలు మొ॥లగు పశువులు ఈ కవర్లు తిని ప్రాణహాని తెచ్చుకొనుచున్నవి. ప్లాస్టిక్ వలన నీరు కలుషితమగును, భూమి తాపానికి గురగును, వాతావరణ కాలుష్యమునకు కారణమవుచున్నది.



పై విషయములలో ప్రజలకు అవగాహన కల్పించి వారిలో ఆలోచన, చైతన్యమును కల్గించుచున్నాము. మరియు న్యూస్ పేపర్లు, టి.వి.లు, మీడియా ద్వారా, కరపత్రముల పంపిణి, అవగాహన సదస్సులు నిర్వహించుట ద్వారా, ప్రజలకు తెలియజేయుచున్నాము.

ముఖ్యముగా పట్టణములలోని, పల్లెలలోని మహిళా సంఘముల మహిళలకు సమావేశములు ఏర్పాటు చేసి వారికి ప్లాస్టిక్, ప్లాస్టిక్ కవర్లు, క్యారీబ్యాగులు వాడుట వలన మనకు, మన భావితరముల వారికి కలిగే అనర్ధములు వివరించి, అవగాహన కల్గించి వారిచే ప్లాస్టిక్ కవర్లు, క్యారీబ్యాగులు వాటుట మాని వేయించితిమి. మరియు ప్రత్యామ్నయముగా జనపనార, క్లాత్‌తో తయారు చేబడిన సంచులను తామే స్వయముగా తయారు చేసుకొనుటకు మా సంస్థ ద్వారా ఉచిత శిక్షణలు నిర్వహించడమైనది. తద్వారా మహిళలు ప్లాస్టిక్ కవర్లు, క్యారీబ్యాగులు వినియోగించుట తగ్గిపోయినది. మహిళలలో అవగాహన కల్గింపుట వలన మహిళల చైతన్య మూర్తులైతే ప్రతి ఇల్లు, వీధి, ప్రాంతములలో ప్లాస్టిక్ కవర్లు వాడుట సాధ్యమైనంత వరకు నిషేధించడమైనది.




విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్, మచిలీపట్నం మునిసిపాలిటి, జగ్గయ్యపేట మునిసిపాలిటి, తాడేపల్లిగూడెం మునిసిపాలిటి, విజయవాడ పరిసర గ్రామాలు, కంకిపాడు, ఉయ్యూరు, నూజివీడు మరియుఅన్నవరం దేవస్థానములలోని అధికారుల మునిసిపల్ కమీషనర్ల సహకారముతో ప్లాస్టిక్ కవర్లు వాడుట నిషేదించుటకు అమలుకు తీవ్రముగా పనిచేయుచున్నాము.

రైతు బజార్లు, మార్కెట్ ఏరియాలు, రైల్వే స్టేషన్, బస్‌స్టాండ్, దేవాలయములు, చర్చిల వద్ద గల దుకాణములు మొదలగు బహిరంగ ప్రదేశములలో ప్లాస్టిక్ కవర్లు వాడుట నిలిపివేయుటకు పనిచేయుచున్నాము.

**ప్లాస్టిక్ కవర్లు వాడుక నివారణ మరియు ప్రత్యామ్నాయ ఉత్పత్తులో (బ్యాగ్స్) తయారీలో మహిళా సంఘములకు ఉపాధి :**

పట్టణ మరియు గ్రామీణ స్వయం సహాయక సంఘముల మహిళలకు గుడ్డసంచుల, జనపనార సంచుల తయారీలో ఉచితముగా శిక్షణ ఇచ్చి వారిచే తయారు చేయబడిన సంచులను మార్కెటింగ్ చేయుటకు సహాయము చేయుచున్నాము. తద్వారా మహిళలకు ఉపాధి లభించుచున్నది. కొంత

ప్రభుత్వ అధికారుల సహాయ సహకారములు మరియు టి.వి.9 మొ॥లగు మీడియా వారి సహకారముతో ప్లాస్టిక్ కవర్లు వాడుట నివారించుటకు కృషి చేసినాము. ఇంకనూ చేస్తున్నాము. ఈ కార్యక్రమములు విజయవంతముగా నిర్వహించుట చూసి టి.వి.9 వారు **"Green Earth 2011"** అవార్డు ఇచ్చి మమ్మల్ని ప్రోత్సహించినారు.

చీరాల మున్సిపాలిటీలో SHG's శిక్షణా శిబిరాన్ని సందర్శించిన కేంద్రమంత్రివర్యులు శ్రీమతి పురంధరేశ్వరి గారు

# PEOPLE WELFARE SOCIETY

Regd. No.277/93 (Regd. Under 1860 Act.)
Training and Placement Agency
# 40-15-9/2, Abhilash Apartments, Near Greenland, Brindavan Colony,
Labbipet, VIJAYAWADA - 520 010, KRISHNA DISTRICT.
Cell : 9951550045, E-mail : pws2002@yahoo.com

## PEOPLE WELFARE SOCIEITY ACHIEVEMENTS

## సంస్థ సామాజిక సేవా కార్యకలాపములు

## స్వయం సహాయక బృందాల మహిళలకు ఉచిత స్వయం ఉపాధి శిక్షణా కార్యక్రమము

2002 సం॥రం నుండి పశ్చిమ గోదావరి, ప్రకాశం, గుంటూరు, కృష్ణా జిల్లాల యందు పీపుల్ వెల్ఫేర్ సొసైటీ ద్వారా మహిళలకు స్వయం సహాయక బృందాలుగా ఏర్పాటు చేసి వారికి వివిధ స్వయం ఉపాధి పథకాలలో ఉచిత శిక్షణ కార్యక్రమములు నిర్వహించినారు. వారు శిక్షణ ద్వారా నేర్చుకున్న





ఉత్పత్తులో సంస్థ ద్వారా మార్కెటింగ్ ఎగ్జిబిషన్స్ ఏర్పాటు చేసి వారి ఉత్పత్తులకి మార్కెటింగ్ సౌకర్యములు కల్గించినాము. తద్వారా ఆ మహిళలు ఆర్ధికముగా, సామాజికముగా అభివృద్ధి చెందుటకు తోడ్పడినాము. ప్రభుత్వ పథకములు DRDA ద్వారా SHG's మహిళలకు స్వయం ఉపాధి ఋణములు అందుటకు కృషి చేసినారు.

స్వయం సహాయక సంఘముల మహిళలచే తయారు చేసిన ఉత్పత్తులను సంస్థ ద్వారా మార్కెటింగ్ ఎగ్జిబిషన్స్ వర్క్ షాప్స్ నిర్వహించి తద్వారా వారి ఉత్పత్తులకు గుర్తింపు అభివృద్ధి కల్గించినారు. వారికి పొదుపు సంఘములుగా ఏర్పాటు చేసినారు. వారికి బ్యాంకు ఎకౌంట్స్ నిర్వహణ, వ్యక్తిత్వ వికాసములలో శిక్షణ ఇచ్చినారు.








గ్రామీణ ప్రాంతముల, పట్టణ మురికివాడలలో ఉచిత వైద్య శిబిరములు, వికలాంగులకు కృత్రిమ పరికముల పంపిణి, గర్భిణీ స్త్రీలకు, చిన్నపిల్లలకు వ్యాధి నిరోదక టీకాలు, పౌష్టికాహారము పంపిణి, వివిధ ప్రభుత్వ పథకములను వారికి అందచేయుటకు కృషి చేసినారు.


మహిళలకు కుటుంబములో ఏర్పదే సమస్యలకు కౌన్సిలింగ్ సెంటర్స్ ద్వారా న్యాయ సహాయము అందచేశాము. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన మరియు బడి మానివేసిన పిల్లలను తిరిగి బడికి పంపుట, బాల్య వివాహముల నిర్మూలన, ఎయిడ్స్ నిర్మూలన మొదలగు కార్యక్రమములకు బహిరంగ ప్రదర్శనలు,





ర్యాలీలు నిర్వహించినాము.

బాల్య వివాహాలు, భ్రూణ హత్యలు (గర్భస్థ శిశు), వరకట్న వేధింపుల దురాగతాలు బలవంతపు వ్యభిచారం, బాలికల అపహరణ, ఈవ్ టీచింగ్ మొ॥లగు అంశములలో ప్రజలలో భద్రత అవగాహన సదస్సులు, పోలీస్ వారి సహకారముతో పశ్చిమ గోదావరి జిల్లాలో 'మైత్రి' సంఘములను ఏర్పాటు చేసినారు.





**స్కూలు పిల్లలకి మధ్యాహ్న భోజన పథకమునకు వితరణ :**

జన విజ్ఞాన వేదిక, పశ్చిమ గోదావరి జిల్లాలో స్కూలు పిల్లలకి వివిధ సంస్కృతిక కార్యక్రమములు, పోటీ పరీక్షల నిర్వహణ, క్రీడా పోటీల నిర్వహణ మరియు విద్య, వైజ్ఞానిక ప్రదర్శనలు ఏర్పాటు చేసినాము. బాలల దినోత్సవ వేడుకలు, మహిళా దినోత్సవ వేడుకలు, రిపబ్లిక్ డే సెలబ్రేషన్స్, స్వాతంత్ర్య దినోత్సవము, జాతీయ పండుగలను నిర్వహించుచున్నాము.







# PEOPLE WELFARE SOCIETY

Regd. No.277/93 (Regd. Under 1860 Act.)
Training and Placement Agency
# 40-15-9/2, Abhilash Apartments, Near Greenland, Brindavan Colony,
Labbipet, VIJAYAWADA - 520 010, KRISHNA DISTRICT.
Cell : 9951550045, E-mail : pws2002@yahoo.com


## PEOPLE WELFARE SOCIEITY ACHIEVEMENTS

## సంస్థ సామాజిక సేవా కార్యకలాపములు

## SCAVENGERS పునరావాస శిక్షణా కార్యక్రమములు (NSKFDC)



రాష్ట్రంలో మొట్టమొదటగా 2004 నుండి 2009 వరకు పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలలోని సామాజికముగా, ఆర్థికముగా వెనుకబడిన (రెల్లి, స్కావంజర్స్) మహిళలను గుర్తించి వారిని మహిళా సంఘములుగా, సఫాయి కరంచారి మహిళా సంఘములుగా ఏర్పాటు చేసి వారికి వివిధ స్వయం ఉపాధి శిక్షణలు, టైలరింగ్, ఎంబ్రాయిడరి, కొవ్వొత్తులు, ఫినాయిల్ అగరబత్తులు, వాషింగ్ పౌడర్, సబ్బులు, షాంపులు, నీలిమందు, సాఫ్ట్ డ్రింక్స్ తయారీలలో శిక్షణలు నిర్వహించినాము. వారు చేయుచున్న స్కావంజర్ వృత్తిని మానిపించి వారు సమాజములో గౌరవముగా ఉపాధి పొందుటకు దోహదపడినాము. NSKFDC పథకము ద్వారా 'సఫాయి కరంచారి మహిళా సంఘము'లను ఏర్పాటు చేసి వారికి శిక్షణాకాలంలో స్టయిఫండు మరియు గ్రాంట్లు, లోన్స్ ఇప్పించినాము. పీపుల్ వెల్ఫేర్ సంస్థ యొక్క కృషి వలన స్కావంజర్స్ వృత్తిని చేయుచున్న వారు వారియొక్క జన్మతహా చేయుచున్న వృత్తి మానివేసి స్వయం ఉపాధి శిక్షణ ద్వారా నేర్చుకున్న విద్యల ద్వారా ఉత్పత్తులను తయారు చేసుకొనుచూ చిన్న చిన్న వ్యాపారములు, షాపులు, యూనిట్‌లు, చిన్నతరహా పరిశ్రమలు నిర్వహించుకొనుచున్నారు. మా సంస్థ యొక్క కృషి వలన సమాజంలో ఆర్థికముగా, సామాజికముగా గౌరవప్రదముగా జీవించుచున్నారు.



మరియు సమాజములోని పెద్దలను, అధికారులను వారి ప్రాంతాలకు తీసుకొని వెళ్ళి అవగాహన సదస్సులు, ఉచిత వైద్య శిబిరములు, సాంస్కృతిక కార్యక్రమములు ఏర్పాటు చేసి వారిని సామాజికముగా అభివృద్ధి చెందుటకు, సమానత్వమునకు దోహదపడినాము. మరియు వారి యువతరమునకు విద్యార్ధులకు స్కాలర్‌షిప్స్ ఏర్పాటు చేసినారు. వారి పిల్లలకు ఉచిత విద్య, వైద్యం అందునట్లు ఏర్పాటు చేసినాము. సంస్థ కృషి వలన సఫాయి కరంచారి మహిళా సంఘములు విజయవంతముగా పొదుపు చేసుకొనుచూ, ఆర్ధికముగా సామాజికముగా విజయవంతముగా గడుపుచున్నారు.







# PEOPLE WELFARE SOCIETY


Regd. No.277/93 (Regd. Under 1860 Act.)
Training and Placement Agency
# 40-15-9/2, Abhilash Apartments, Near Greenland, Brindavan Colony,
Labbipet, VIJAYAWADA - 520 010, KRISHNA DISTRICT.
Cell : 9951550045, E-mail : pws2002@yahoo.com


## PEOPLE WELFARE SOCIEITY ACHIEVEMENTS

## సంస్థ సామాజిక సేవా కార్యకలాపములు

## రాజీవ్ యువకిరణములు ద్వారా నిరుద్యోగులకు శిక్షణ మరియు ఉపాధి

## (PLACEMENT LINKED TRAININGS)

**2009 నుండి నేటి వరకు :** రాజీవ్ ఉద్యోగశ్రీ, రాజీవ్ యువకిరణములు ద్వారా నిరుద్యోగ యువతకు, కంప్యూటర్ హార్డ్‌వేర్, కారు డ్రైవింగ్, హోటల్ మేనేజ్‌మెంట్, కస్టమర్ రిలేషన్ & సేల్స్, మహిళలకు ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్ మొ॥లగు ఉద్యోగ, ఉపాధి అవకాశములు ఉన్న శిక్షణలు ఇచ్చి వారికి Employment ఇప్పించుచున్నాము. ఇప్పటి వరకు మా సంస్థ ద్వారా సుమారుగా 500 మంది యువతకు ఉద్యోగ అవకాశములు కల్పించినాము.

వారికి కమ్యూనికేషన్ స్కిల్స్ మెరుగైన శిక్షణ నిర్వహించుచున్నాను.





### ఆరోగ్య కార్యక్రమములు :



చిన్న పిల్లలకు టీకాలు, వికలాంగులకు కృత్రిమ అవయవములు పంపిణీ, గ్రామీణ ప్రాంతాలలో వైద్య సిబ్బందిచే ఉచిత వైద్య శిబిరములు నిర్వహణ

తల్లిపాల ఆవశ్యకత వివరించుట, తాగునీరు, పరిసర ప్రాంతాల పరిశుభ్రత మొ॥లగు విషయములను వారికి అవగాహన సదస్సులు నిర్వహించుచున్నాము. బహిరంగ మల మూత్ర విసర్జన నిషేదించుచున్నాము.

ఇంకనూ ఎన్నో సామాజిక సేవా కార్యక్రమములు చేయుచున్నాము.



